
# భగవాన్, ఇది వారసత్వం కాకూడదు!



బంట్రోతు చూపిన కుర్చీలోకి కూలబడ్డాడు వేమపతి. సరాసరి బస్సు దిగి రావటం. అసలే మండిపోయే ఎండలు. ఆ ఎండలో నాలుగు వాళ్లగుట్టం మధ్య నిల్చొని నిలబడి నిలబడి కాళ్లకి కార్యం తలపెట్టడానికి ముందుకురాగా అప్పటికే అలసిపోయి వచ్చాడతను. పైకండువాతో మెడ, మొహాను గట్టిగా తుడ్చుకున్నాడు.

వేమపతి ఒక కంట్రాక్టరు. అందరి కంట్రాక్టర్లకి మల్లే అతనూ కావలసిన గుణగణాల నన్నిటినీ పేరదీసి పేర్చు కున్నాడు. లేకపోతే ఈ నాటి దేశ కాల పరిస్థితులు అతణ్ణి ఇలా కంట్రాక్టరుగా మిగలనిస్తాయా?

ఓ సారి తన జీవ్ బాగ్ తెరిచి చూసుకున్నాడు. అందులోని కాగితాలు —తనకు న్యాయము వింటగంటి కొన్ని, లోకంలోని అందరికీ విలువైనవి కొన్ని అతణ్ణి కలవరపరుస్తూ కనిపించాయి.

ఒక్క క్షణంసేపు అతణ్ణి మనస్సాక్షి పలకరించింది. అతని ఆలోచనలు కొన్ని సడిలి వెనక ముందు లాడాయి. అతని కిది మొదటిసారి కాదు. కాకపోయినా ప్రతిసారీ, ప్రతి చోటా అతని మనసు ఇలాగే బిక్కు బిక్కుగా ముందు వెనక లాడుతుంది. బుద్ధితో తప్పనిసరిగా ముందుకే సాగుతుంది. ఈ జీవితంలో అర్థవలో ముందుకు సాగాలంటే ఇలా చేయక తప్పడం లేదు.

వేమపతి స్వతహాగా సాత్త్వికుడు. పాపభీతి అంటూ ఒకటి కలవాడు. అతను ఇలా ఇద్దరు ధరిస్తాడు. అతనూ గతంలో అందరిలాగే స్వదేశాభి మాని. ఇప్పుడూ అందరిలాగే అతనూ



గీతలలో నాతి
చిత్రం— మండల్‌రెడ్డి కృష్ణారెడ్డి (రామచంద్రపురం)

స్వకార్యాభిమాని. మారిపోయిన కాలపు విలువల్లో ఆ ఖద్దరు విలువల అర్థం మారింది. మనుష్యులు మారారు.

వేమపతి కాచుకుని కూర్చున్నది ఓ ఉన్నత ప్రభుత్వోద్యోగి సందర్శనం కోసం. ఆయన్ని చూచి, తన జిప్‌బాగ్ లోని కాగితాలు ఆయనకి అప్పగిస్తే తనకి వచ్చిన ఓ అడ్డంకి మంత్రం వేసినట్టు మాయమైపోతుంది. ఆ సంగతి తెలుసును కనకనే వేమపతి వెంటనే రెక్కలు కట్టుకుని పరిగెత్తుకు వచ్చాడు రెండో బట్ట అయినా తెచ్చుకోకుండా, గడ్డమైనా గీసుకోకుండా.

ఆయన్ని ఇంటిదగ్గిర ఒకందుకి దర్శించుకోవాలి. ఆఫీసుకుకూడా వెళ్లి దర్శించుకోవాలి అఫీషియల్‌గా.

ఈ పద్ధతులు ఎప్పుడు, ఎలా మారతాయో?

జవాబు అంత తేలిగ్గా దొరకని ఈ ప్రశ్న కలగడంతో వేమపతి ఆలోచనల పరంపర తెగింది. వెంటనే గట్టిగా సర్దుకుంటూ చుట్టూ కలియచూశాడోసారి.

ఇంటిచుట్టూ తోటా అదీ అందంగా ఉంది. పోర్టికోలో ఓ చిన్న అందమైన కారు నిలిచి ఉంది. తను కూర్చున్న వరండాలో ఖరీదయిన కుర్చీలు. కిటికీలకి, ద్వారాలకి ఖరీదైన తెరలు. ఏవి చూచినా ఖరీదైనవిగానే కనిపించాయి. అసలాయనే ఖరీదైన మనిషి. ఆ విషయంలోను ఖరాలైన మనిషికూడాను.

గాలికి ఊగులాడే వీథిగుమ్మం పరదా ఓ సారి బాగా వెనక్కి పోగా హాల్లో ముందు భాగం కనిపించింది. ఓ బుట్ట నిండుగా అప్పుడే దింపినట్టు ఆపిల్ పళ్ళు కనిపించాయి, ఖరీదైనవి.

ఎవరి నైవేద్యమో. . .?

మరో బుట్టలో అనాసలూ, రసాలూ. . . ఖరీదైనవే!

మొహం తిప్పుకుని కూర్చున్నాడు వేమపతి. అతనికి ముళ్లమీద కూచున్నట్టనిపించింది.

ఇంతలో లోపలినించి కేరింతలతో, ఇంగ్లీషు కేకలతో ఓ అయిదేళ్ల అమ్మాయి. మరో ఏడేళ్ల అబ్బాయి ఒకరి నొకరు తోసుకుంటూ పోటీల మీద పరిగెత్తుకు వచ్చారు వరాండాలోకి.

అలా వస్తున్నవాళ్లల్లా వేమపతిని చూచి వెనక్కి తగ్గి నిలబడిపోయారు.

వాళ్లిద్దరూ పసిమిఛాయలో ఎంతో ముద్దుగా ఉన్నారు.

అమ్మాయికి బాబ్ చేయబడిన జుత్తూ, ఖరీదైన ఫ్రాకూ, బూట్లూ, సాక్సూ.

అబ్బాయి లాగూ, స్లాకూ— టెరిలీనువి. కాళ్లకి ఆకుజోళ్లు— ఖరీదైనవి.

వేమపతి వాళ్లని చూచి చిన్నగా నవ్వాడు.

అమ్మాయి అబ్బాయి నడిగింది, "ఈయన ఎవరై ఉంటా?" రని ఇంగ్లీషులో.

"అంకుల్" అన్నాడు అబ్బాయి

వేమపతి మరోసారి నవ్వాడు చిన్నగా, వాళ్లకేసి చూపులు మరల్చకుండా.

అమ్మాయి ముద్దుగా అడిగింది: "ఎవరు కావాలండీ?"

వేమపతి మురిసిపోయి బదులు చెప్పాడు.

"వస్తారు. కూర్చోండి" అంది అమ్మాయి తీయగా.

లోపలికి వెళ్లి ఓ ఆపిల్ పండు తీసుకువచ్చింది. "తీసుకుంటారా?" అంది ముందుకు చాస్తూ.

వేమపతి నవ్వుతూ, వద్దన్నట్టు తల ఆడించాడు.

"తీసుకోండి, ఇంజనీరు మామయ్య తెచ్చాడు" అంది ఆ పాప.

"నువ్వే తిను, పాపా!" అన్నాడు వేమపతి.

పాప కసుక్కున కొరికింది పండు. కొరికిన ముక్క పూర్తిగా నమలకుండానే, "ఆ అనాస పళ్ళు మీరు తెచ్చారా?" అని అడిగింది.

వేమపతి కొద్దిగా చలించి, అడ్డంగా తల ఆడించాడు బొమ్మలా.

"మరి మీ రేం తెచ్చారు?" అంది పాప.

వేమపతి గుండె గబుక్కున గజం కిందికి జారినట్టయింది. కళ్లప్పగించి నిర్విణ్ణుడయ్యాడు.

"తప్పు, అలా అడక్కూడదు" అంటూ మందలించసాగాడు పక్కనున్న ఆ కుర్రాడు.

"ఏం కాదు...తప్పా, మామయ్యా?" అని అడిగింది పాప గోముగా.

వేమపతి ఏం చెప్పగలడు? అసలు ఏం చెప్పాలి?

పెద్దవాళ్లే చెబితే అర్థం చేసుకోలేనిది వీళ్లకి చెబితే అర్థమవుతుందా?

"అవును, తప్పే" అంటున్నాడు కుర్రాడు.

"తప్పేమీ కాదు." కోపంగా, గట్టిగా అరిచింది పాప.

"తప్పు." పట్టుగా అరిచాడు కుర్రాడు.

"కాదు!" మరింత గట్టిగా అరిచింది పాప.

"అవును!"

"కాదు!"

కళ్లప్పగించి కూర్చున్నవాడల్లా వేమపతి గబుక్కున లేచి నమస్కరించాడు.

ఆ ఉన్నతోద్యోగి రాక వాళ్లెవరూ గమనించలేదు.

"ఏమిట్రా ఆ గోల?" అంటూ లేని విసుగు చూపలేకపోయాడు ఆయన.

"అది కాదండి. . . నే నేమో మామయ్యని ఏం తెచ్చారని అడుగుతూంటే. . . మరి. . . రవి. . . ఏమో తప్పు అంటున్నాడండీ. . . తప్పాండీ?"

ఉన్నతోద్యోగి మోకాళ్లకి చుట్టేసుకుంటూ ఫిర్యాదు చేసింది పాప.

"లేదు లేమ్మా . . . మామయ్య ఏదో తెచ్చి ఉంటాడులే. . .వాడి కేం తెలీదు. వా డొట్టి వెధవలే... ఆఁ . . . ఇక లోపలి కెళ్లండి. మామయ్యతో మాట్లాడివస్తా నేను" అన్ని ఆయన పాపనివిడిపించుకుని కూర్చోబోయాడు.

ఆయన మాటలు విన్న వేమపతి విస్తుపోయాడు. అతనికి లోకమంతా తారు పులుముకున్నట్టనిపించింది. భవిష్యత్తు అంధకార బంధురంగా గోచరించింది. ఆఫీసరుగారి మాటలు మళ్లీ వినిపించడంతో అతను తేరుకున్నాడు.

"చూడండి, వేమపతిగారూ! అలా వెడుతూ మాట్లాడుకుందాం, పదండి. ఈ వేళ వీళ్లని బీచికి తీసుకెళతానన్నాను. అదీ వీళ్ల గోల" అంటూ లోపలికి వెళ్లడానికి ఉద్యుక్తులయ్యారాయన.

పిల్లలిద్దరూ బిలబిలమని పోటీలు పడుతూ కారులోకి చొరబడసాగారు.

కాస్సేపటికి ఆఫీసరుగారు రావడంతో, వాళ్లతోబాటు వేమపతి బీచికి తయారు కాక తప్పలేదు.

కారు గేటు దాటి రోడ్డుమీద పడింది.

"ఆఁ ఇప్పుడు చెప్పండి, వేమపతి గారూ. ఒరేయ్, అమ్మలూ, ఆట్టే గోల చేయకండి" అంటూ కారు వేగం హెచ్చించారాయన.

వేమపతి తన ఇబ్బంది మొదలంటా చెప్పుకు పోసాగాడు. అత నలా చెప్పుకు పోతున్నా, అతని గోడు అసలా ఆఫీసరు గారు పట్టించుకుని వింటున్నారా అన్న సంశయం మధ్యమధ్య అతణ్ణి బాధించసాగింది.

ఆఫీసరుగారి చూపులు రోడ్డు మీద ఉన్నాయి. చెవులు ఎటున్నాయో చెప్పుకోలేకపోయాడు వేమపతి.

హఠాత్తుగా కారు ఎడంవైపు తిప్పి బ్రేకు వేయడంతో, వేమపతి గోడుకి, పిల్లల గోలకికూడా బ్రేకులు పడ్డాయి.

"ఇదేమిటండీ, ఇక్కడే ఆపేశారు" అంటూంది పాప.

వేమపతి చుట్టూ కలియజూశాడు. కారు పెట్రోలు బంకులోకి వచ్చి ఆగింది.

"కారుకి పెట్రోలు పోసుకోవాల్రా..." పాపకి బదులు చెప్పారు ఆఫీసరుగారు.

కానీ, వేమపతి ఓ కంట్రాక్టరు. ఆయన మాటలు ఎవరిని ఉద్దేశించి చెప్పినవో అతనికి తెలుసు. బిల్లు

**అతడూ, ఆ ఆఫీసరు గారూ గబగబా మాటలు మార్చేసుకున్నారు. తన పని చేసి పెట్టమన్నాడు అతడు. "ఓస్! ఇంతే కదా!'' అన్నాడు ఆఫీసరు రెండు వేళ్ళు చూపుతూ. 'ఓస్! ఇంతే కదా!' అనుకున్నాడు అతడు, ఆ వేళ్ళని లెక్క గట్టుతూ.**

రాగానే అందుకుని జిప్ బాగ్ తెరిచి డబ్బు తీసి చెల్లించాడు.

తెరిచిన జిప్ బాగ్ తెరిచినట్టే ఉంచి అన్నాడు వేమపతి: "ఈ కాగితాలు తమరు ఓ మారు చూస్తే..."

ఆఫీసర్‌గారు అలక్ష్యంగా ఓరకంట అంచనా వేశాడు, ఆ బాగ్ విలవనీ, వేమపతి కార్యం విలవనీ.

"అలాగే కానిద్దాం. రేపు వట్టండి. కాగితాలూ అవీ చూచి మాట్లాడుకుందాం. ఒరేయ్, అమ్మలూ! రెజీనాకి వెళదామా...పారీలాండ్‌కి పోదామా?'' అంటూ బ్రేకు వేయసాగారు ఆఫీసరు గారు కారుకి.

"రెజీనాకి!'' అంది పాప హుషారుగా.

"కాదు, పారీలాండ్‌కి'' అంటున్నాడు కోపంగా కుర్రాడు.

"కాదు, రెజీనాకి'' అంది మళీ పాప, "కదూ, మామయ్యా!'' అంటూ జోడిస్తూ.

వేమపతికి పిల్ల తీరంతా బాధాకరంగా అనిపించింది.

"భలే! మంచి మామయ్యనే సంపాదించారే'' అంటూ హీహీమని నవ్వుతూ, కారు పార్కు చేసి దిగారు ఆఫీసరుగారు.

ఆఖరికి పాప మాటే నెగ్గింది.

రెజీనా రెస్టారెంటు మొదటి మెట్టు మీదే పాప అడిగిన ప్రశ్న విని తుళ్లి పడ్డాడు వేమపతి.

"ఇక్కడకూడా బిల్లు నీవే ఇస్తావా, మామయ్యా?'' అదీ పాప ప్రశ్న. ఆరేళ్ల పాప ప్రశ్న. ఆఫీసరుగారి పాప ప్రశ్న.

ఆ పాపని పుట్టించిన బ్రహ్మదేవుడయినా విస్తుపోగలిగిన ప్రశ్న. కానీ, ఆఫీసరుగారు దాన్ని విన్నా, పట్టించుకోలేదు.

వేమపతి ఇంకా తేరుకోనైనా లేదు. ఇంతలోనే, "మామయ్యా! నాకు ఐస్‌క్రీము . . . రవిగాడికేమో వద్దు'' అంటూంది పాప,

"షోషోషో . . . నీ దేమిటి మధ్య...మామయ్యా! నాకూ ఐస్‌క్రీము, కాపీకూడా. . . దానికేమో కాఫీ వద్దు'' అంటున్నాడా రవి.

"ఆగండ్రా. . . అన్నీ తిందురుగానీ'' అంటూ సర్దుతున్నారు ఆ ఆఫీసరుగారు.

ఆ తరవాత కొన్ని నిమిషాలవరకు వేమపతి మరబొమ్మలా ఆడసాగాడు.

స్వీటూ, సావరీలు, ఐస్‌క్రీములూ, కాఫీలూ. . .

వాళ్లు ముగ్గురూ అలా వాటిమధ్య మునిగి తేలుతూంటే, తల దిమ్మతిరిగిపోయి వేమపతి మౌనంగా హాలంతా పరికించసాగాడు.

దూరంగా బాగా పరిచయమైన కనులేవో పలకరించగా తేరుకుని నింపాదిగా పరికించాడు.

అవును, వెంకట్రావు.

"హలో . . . వేమపతీ!'' అంటూ దగ్గిరికి రానే వచ్చాడు వెంకట్రావు.

అతను మరో మాట, మరోమాట తొందరపడి జారకముందే తనవుందున్నది ఆఫీసరు గారని అతనికీ, అతణ్ణి ఆయనకీ పరిచయం చేసేశాడు వేమపతి.

"ఈయన ఫలానా టింబర్ మార్టు ఓనరండీ. . . ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి వస్తున్నాడు. . . పేరు వెంకట్రావండీ.'' వేమపతి మాటలు.

"నమస్కారమండి. . . అసలు నేనే మీ దర్శనం చేసుకోవాలని అనుకుంటున్నానండి ... పడింది కాదు ... మీలాంటి ఉన్నతోద్యోగుల దయా, ఆదరణా ఉంటేనే గదుటండీ మేం బ్రతకడం. . .'' వెంకట్రావు మాటలు, పళ్లు వెళ్లగక్కుతూ.

## 'వారాహి'

వెంకట్రావు వ్యాపారం మొదలు పెట్టి సరిగ్గా అర్ధ సంవత్సరమైనా కాకపోయినా, ఈ ఆటవిక మనుష్యుల అడవి రాజ్యంలోని అడ్డదారులన్నీ ఆకళింపు చేసుకోగలిగాడు క్షుణ్ణంగా. అలాంటి అడ్డదారుల నడుమనే తన అభ్యుదయాన్ని, అభివృద్ధిని రాజమార్గంగా పరచుకో చూస్తున్నాడు.

"చూడండి, సార్! ఇటీవలి మీ డిపార్టుమెంటువారి టెండరుకి నేను...'' వెంకట్రావు నిలుచున్నపాటే నికావెక్కిని ప్రారంభించేశాడు స్వకార్యాన్ని.

ఆఫీసరుగారు తొక్కంగా అతని కడ్డుపడుతూ, "ఒరేయ్, పిల్లలూ! లేవండ్రా. . . మామయ్యని తోడు తీసుకుని అలా వెళ్లి చేతులు కడుక్కురండి. పోండి!'' అదీ ఆయన లౌక్యం.

వేమపతికి తప్పనిసరిగా పిల్లలకి తోడు వెళ్లవలసివచ్చింది.

ఈలోపుగా వెంకట్రావూ, ఆఫీసరు గారూ మాటలు మార్చేసుకున్నారు గబగబా.

తన పని చేసి పెట్టమన్నాడు వెంకట్రావు.

"ఓస్, ఇంతేకదా!'' అన్నారాయన రెండు చేతివేళ్ళు వెళ్లకిలా జాపుతూ.

'ఓస్, ఇంతేకదా' అనుకున్నాడు వెంకట్రావు ఆ వేళ్లని లెక్కగడుతూ.

"అయితే, నేను మరి సెలవు తీసుకుంటానండి. రేపు కలుసుకుంటాను'' అని లేచాడు వెంకట్రావు.

"ఇంటిదగ్గిర'' అన్నారు ఆఫీసరు గారు తనుకూడా లేస్తూ.

పిల్లల్ని తీసుకువచ్చిన వేమపతికి, తను దిగిన హోటలు పేరు, రూము నంబరు ఇచ్చి, ఆహ్వానించి వెళ్లిపోయాడు వెంకట్రావు ఉత్సాహంగా.

హోటలు బిల్లుకూడా చెల్లించి బయటపడ్డాడు వేమపతి. అప్పటికే ఆఫీసరుగారూ, పిల్లలూ కారులో భుక్తాయాసం తీర్చుకుంటూ కూలబడి ఉన్నారు.

వేమపతిని చూస్తూనే ఆఫీసరు గారు తీవిగా కారు స్టార్టు చేశారు.

వేమపతికి పరిస్థితి వెంటనే అర్థమయింది.

"మరి నాకు సెల విప్పిస్తారా. . . మళ్లీ రేపు. . .'' అర్ధోక్తిగా ఆపాడతను.

"ఆ కాగితాలు పట్టుకుని రేపు ఆఫీసుకి రండి . . . తతిమ్మా కాగితాలతో సాయంత్రం ఇంటిదగ్గిర కలుసుకోండి . . . ఆ ఎల్లుండికి పని అయిపోతుం దనుకుంటాను'' అన్నారాయన.

"చిత్తం. . . నమస్తే!'' వేమపతి చేతులు జోడించి నిలబడ్డాడు.

పిల్లలిద్దరూ కారు లోపల కూర్చుని దేన్నిగురించో తీవ్రంగా వాదించుకుంటున్నారు. వేమపతి అని ఒకడున్నట్టు కూడా వాళ్ళకి తెలీనట్టు అతణ్ణి గు[illegible] పట్టించుకోలేదు.

కారు వేగం పుంజుకుని జారిపోయింది.

• •

వేమపతి మరునాటి పొద్దున ఆఫీసు కెళ్లాడు.

ఆఫీసరుగారు గంభీరంగా, చాలా ముక్తసరిగా మాట్లాడారు.

మళ్లీ సాయంత్రం ఇంటిదగ్గిర కలిశాడు వేమపతి. ఆఫీసరుగారు అమితంగా ఆప్యాయత ఒలకబోస్తూ పలకరించారు.

వేమపతి వెదికినట్టు చూశాడు. ఎక్కడా పిల్లల జాడ కనిపించలేదు. మాటల మధ్య ఓవర్‌సీర్‌గారితోకూడా వాళ్లు సినిమాకి వెళ్లినట్టు తెలిసి, అతని మనస్సు బాధగా మూలిగింది.

కాస్సేపటికి వేమపతి జిప్ బాగ్ రహస్యంగా తన బరువుని దింపుకోగా, అతనుకూడా తన బరువుని, ఆందోళనని



ఆనందం

చిత్రం—వి పద్మలత (మచిలీపట్నం)

తింపుకుంటున్నట్టు తోచినా బయట పడ్డాడు చిక్కుల్లోంచి.

హుషారుగా, తీరిగ్గా సాగింది అతని పయనం. వెంకట్రావు గుర్తుకురాగా అతని రూమ్‌వేపుకి నడవసాగాడు హేమపతి.

• • •

వెంకట్రావు కులాసాగా సిగరెట్టు కాలుస్తూ, ట్రాన్సిస్టరు వింటూ కూచుని ఉన్నాడు.

గుమ్మంలోకి వచ్చిన హేమపతిని చూసి లేచి, "రావోయ్. . . రారా. . . ఏమి టిలా తీరిగ్గా వచ్చావు. . . వచ్చిన పనంతా పూర్తిగా అయినట్టేనా?" అని అడిగాడు వెంకట్రావు నవ్వుతూ.

నవ్వలేక నవ్వుమొహం పెట్టాడు హేమపతి.

"ఆఁ. . . దాదాపు అయిపోయి వచ్చే."

"చాలా. . . [illegible]ంది." వెంకట్రావు [illegible]

"ఈ ఏడో[illegible] అవుతుందా?"

"పెద్దవ పిల్లలిద్దరూ పొదలా గొడల్లా చేరారికే నా పక్కకి. . . పోతూ పోతూ — ఓ వాళ్ళెట్ల టిన్ని తీసుకువెళ్ళడం ఎంతో మేలయింది."

హేమపతి ముఖంలో విషాదం అలుముకుంది.

"నాకూ ఆ విషయం తలుచుకుంటేనే బాధగా ఉందిరా. . ." అన్నా డతను బరువుగుండెతో.

"ఆఁ.. బాధపడి ఏం చేయగలం, చెప్పు? ఇవన్నీ ఇవ్వడం మామూలు అయిపోయింది. . . మన పనులు జరగా లంటే ఇలా తగలడాల్సిందే. . . లేకపోతే మనకాగితాలు జరపరు సరికదా, వాటిమీద దుమ్ముకూడా దులపరు. మరి, ఇవి గడుటోయ్ ఈనాటి బ్రతుకులు. . ." అంటున్నాడు వెంకట్రావు.

"ఇక పిల్లని ఆ దేవుడే కాగు వేయాలి...ఈ రకాల్ని" అని ముగించా డతను.

హేమపతి ఉద్రేకంగా అందు కున్నాడు:

"మన పిచ్చిగాని. . . ఆ దేవుడికే పెయి దాటి పోయిందోయ్ పరిస్థితి. . . అన్నివిధాలా పెద్ద మన తరం ఇలా ఏడవనియ్. . . ఆ పై తరాన్నైనా మరామత్తు చేయరా, భగవంతుడా! మా బ్రతుకులు ఇలా బుగ్గివ పోనీ. . . ఆ పై తరానికైనా. . . ఓ భగవాన్. . . ఈ నాటి ఈ '[illegible]' [illegible] కాకూడదు. . . ఇదేరా నిజంగా నా ప్రార్థన. . . ఏమంటావు? . . . మాడు ఆ పెద్దమనిషి ఆ కూతురిని, కొడుకుని ఎలా విషం పోసి పెంచు తున్నాడో?"

హేమపతి ఆఖరు మాటలు విని నక్కుమని నవ్వాడు వెంకట్రావు.

"ఓరి పి ఇల్లు బంగారం గాను. . . ఈ వి ప్రార్థన దేవుడు విన్నట్లే. . . వాళ్ళిద్దరిదీ పై తరం కాదోయ్. . . ఆ పై తరం. . . వాళ్ళు ఆఫీసరుగారి పెద్ద కుమారుని సంతానం. . . మనుమడూ, మనుమరాలూ... మూడో తరం. . . ఆఫీసరుగారి కుమారు డెవరో తెలుసా. . . ఫలానా" అని ముగించాడు వెంకట్రావు, మధ్య మధ్య నవ్వుతూ.

హేమపతి బుర్ర తిరిగిపోయింది. అతను అలాగే గుడ్లప్పగించి కూర్చుండి పోయాడు, వెంకట్రావు మాటలు విని.

ఆ పిల్లలిది మూడో తరం అని తెలుసుకున్న అతని హృదయం మరింత దిగజారిపోయి నిస్సహాయంగా ఆక్రోశించింది, 'భగవాన్, ఇది మరో పై తరమా?' అని.

కానీ దాని అంతరాంతరాల్లో నిక్షిప్తమై పోతోన్న అతని ప్రార్థన మాత్రం మారకుండా పదేమార్లు మార్మ్రోగసాగింది. ★




"గ్రహచారం ఎలా ఉందో?"

చిత్రం—'ఆయాస్య' (వాల్తేరు-3)